అత్యుత్తమ క్యాడెట్లను అభినందిస్తున్న ప్రధాని మోదీ

శెభాష్.. శ్రీశాంత్, ధీరజ్

ప్రధాని నుంచి లాఠీ అందుకున్న క్యాడెట్లు • అత్యుత్తమ క్యాడెట్లకు మోదీ అభినందన

హైదరాబాద్, జనవరి 28 (నమస్తే తెలంగాణ): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రీజియన్ నుంచి అత్యుత్తమ క్యాడెట్లుగా ఎంపికైన సార్జెంట్ ఎం శ్రీశాంత్, క్యాడెట్ ఎన్ ధీరజ్ ప్రధాని నరేంద్ర మోదీ నుంచి శనివారం గౌరవ ప్రదమైన లాఠీని అందుకున్నారు. రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులో భాగంగా తెలంగాణ, ఏపీ రీజియన్ నుంచి వెళ్లిన క్యాడెట్లలో శ్రీశాంత్, ధీరజ్ అత్యుత్తమ క్యాడెట్లుగా ఎంపికయ్యారు. కారియాప పరేడ్ గ్రౌండ్‌లో శనివారం జరిగిన పీఎం ర్యాలీలో ప్రధాని మోదీ ఈ ఇద్దరిని ప్రత్యేకంగా అభినందించినట్టు డిఫెన్స్ విభాగం అధికారులు తెలిపారు. అత్యంత గౌరవంగా మన క్యాడెట్లకు లాఠీ ప్రదానోత్సవం జరగడం చారిత్రాత్మకమని, గర్వకారణమని ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్ తెలిపింది. లాఠీలతోపాటు ప్రధాని మోదీ అత్యుత్తమ క్యాడెట్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈసారి క్యాంపులో మన డైరెక్టరేట్ నుంచి వెళ్లిన క్యాడెట్లు విశేష ప్రతిభ కనబర్చారని ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశాంత్, ధీరజ్‌లకు అభినందనలు తెలిపారు. వారి విజయం తోటి క్యాడెట్లకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన క్రమశిక్షణ వల్లే ఇవన్నీ సాధ్యమవుతాయని చెప్పారు. రిపబ్లిక్ డే క్యాంప్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 17 ఎన్‌సీసీ డైరెక్టరేట్ల నుంచి ఎంపిక చేసిన తొమ్మిది మంది అత్యుత్తమ క్యాడెట్లలో తిరుపతి గ్రూప్ నుంచి జేడీ/జేడబ్ల్యూ ఆర్మీ విభాగంలో బెస్ట్ క్యాడెట్‌గా సార్జంట్ ఎం శ్రీశాంత్, సికింద్రాబాద్ గ్రూప్ నుంచి జేడీ/జేడబ్ల్యూ నేవీ విభాగంలో బెస్ట్ క్యాడెట్‌గా సీడీటీ నాగండ్ల ధీరజ్ ఎంపికయ్యారు.

మేడిగడ్డ ఆరో బ్లాకులో ఇన్వెస్టిగేషన్ పనులు

- మళ్లీ ప్రారంభించిన ఏజెన్సీలు

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 28 (నమస్తే తెలంగాణ): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బరాజ్ వద్ద ఇన్వెస్టిగేషన్ పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇటీవల ఏజెన్సీ సంస్థలు పనుల్లో కొంత విరామం ఇచ్చి మళ్లీ ప్రారంభించాయి. బరాజ్‌లోని ఏడో బ్లాకులో 20వ పియర్ కుంగిన విషయం తెలిసిందే. 20వ పియర్ పక్కనే ఉన్న 19, 21వ పియర్లు సైతం స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ మూడు పియర్ల వద్ద ఇన్వెస్టిగేషన్ పనులను డైనాసార్, హట్సన్ ఏజెన్సీలు ఈఆర్‌టీ, జియాలాజికల్ సర్వేను మూడు నెలలుగా కొనసాగిస్తూనే ఉన్నాయి. అయితే పనుల్లో మాత్రం పురోగతి కనిపించడం లేదు. మొక్కుబడిగా ఇన్వెస్టిగేషన్ పనులు చేపడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో బరాజ్ వద్ద ఏజెన్సీ నిపుణులు సైతం కనిపించడం లేదు. కాగా ఆదివారం బరాజ్‌లోని 6వ బ్లాకులో మళ్లీ ఏజెన్సీ సంస్థలు ఈఆర్టీ, జియాలాజికల్ టెస్టులను ప్రారంభించాయి. ఆరో బ్లాకులో పియర్ల పరిస్థితిని తెలుసుకునేందుకు పనులు ప్రారంభించారు. పియర్ల వద్ద పనులు కొనసాగించేందుకు అధికారులు, ఇసుక, మెటీరియల్ సిద్ధం చేసుకున్నారు.

కారుపై ధాన్యం బస్తాలు పడి ఒకరి మృతి

మరో ముగ్గురికి గాయాలు

గీసుగొండ, జనవరి 28: వరంగల్ జిల్లా గీసుగొండ మండలం దస్రుతండా శివారులోని సింగ్యాతండా మూలమలుపు వద్ద శనివారం అర్ధరాత్రి కారుపై లారీలోని ధాన్యం బస్తాలు పడి ఒకరు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. నర్సంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన జినుకుల నాగరాజు (60) భార్య లలిత, కుమారుడు శ్రీకాంత్, కోడలు సింధుతో కలిసి శుక్రవారం తమ కారులో వేములవాడ తీర్థయాత్రకు వెళ్లారు. తిరిగి శనివారం రాత్రి ఇంటికి వస్తున్న క్రమంలో.. సింగ్యాతండా మూలమలుపు వద్ద నర్సంపేట నుంచి హైదరాబాద్‌కు వడ్ల బస్తాల లోడ్‌తో వెళ్తున్న లారీ డ్రైవర్.. ఎదురుగా వస్తున్న కారు కనిపించడంతో సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో లారీ ఒక వైపునకు ఒరగడంతో అందులోని వడ్ల బస్తాలు కారుపై పడ్డాయి. కారులో ఉన్న జినుకుల నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీకాంత్, లలిత, సింధుకు తీవ్ర గాయాలయ్యాయి. పెద్దగా శబ్దం రావడంతో స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని కారుపై ఉన్న బస్తాలను తొలగించి వారిని బయటకు తీశారు. గాయాల పాలైన ముగ్గురు వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై వెంకన్న తెలిపారు.

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

కేసీఆర్ ఉద్యమాలు అందరికీ స్ఫూర్తి

- బీసీల కులగణనను వెంటనే చేపట్టాలి
- దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలి
- ఓబీసీలకు కాంగ్రెస్ న్యాయం చేయలేదు
- మధ్యప్రదేశ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- 'పీడిత్ అధికార్ యాత్ర' ప్రారంభం

ఆదివారం మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత. చిత్రంలో ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్‌సింగ్ యాదవ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 28 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆ స్ఫూర్తితో ఓబీసీ హక్కుల సాధన ఉద్యమం సాగాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. పట్టుదలతో, కార్యదీక్షతో చేసే ప్రతి ఉద్యమం ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని ఓబీసీ హక్కుల కోసం మధ్యప్రదేశ్‌లో పోరాటాన్ని ప్రారంభించటం పట్ల హర్షం వ్యక్తంచేశారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీ కులగణన చేపట్టాలని, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం పోస్ట్‌డేటెడ్ చెక్కు వంటిదని విమర్శించారు. కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని వెల్లడించారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లోని దతియాలో నుంచి ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్‌సింగ్ యాదవ్ తలపెట్టిన 'పీడిత్ అధికార్ యాత్ర' ప్రారంభోత్సవానికి కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓబీసీ ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. యాత్రను ప్రారంభించిన అనంతరం కవిత మాట్లాడుతూ.. ఓబీసీలను ఐక్యం చేయడానికి దామోదర్‌యాదవ్ ముందడుగు వేయటం ప్రశంసనీయమని కొనియాడారు. ఇది ప్రజల కోసం, వెనుకబడిన వర్గాల కోసం చేస్తున్న ఉద్యమమని పేర్కొన్నారు. 'రాహుల్‌గాంధీ వంటి వారు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. దేశంలో ఓబీసీ న్యాయమూర్తులు ఎంత మంది ఉన్నారని అడుగుతున్నారు. ఎవరి తప్పు? అనేక సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఓబీసీ న్యాయమూర్తుల సంఖ్యను ఎందుకు ఎక్కువ చేయలేకపోయింది?' అని ప్రశ్నించారు. ఇదే రాష్ట్రానికి చెందిన ఓబీసీ మహిళ ఉమాభారతి సీఎంగా పనిచేయడమేకాక జాతీయ స్థాయిలో కీలక నాయకురాలిగా ఎదిగారని ప్రస్తావించారు. దామోదర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణను సాధించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో ఓబీసీ హక్కులు సాధించడానికి ఉద్యమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చనడానికి కేసీఆర్ ఉదాహరణ అని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేండ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించారని వివరించారు.

• గంగాజలంతో తిరుగుపయనం

నాగోబా జాతరకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గోదావరి రేవులోని హస్తినమడుగుకు ఆదివారం ఉదయం 200 మందికిపైగా మెస్రం వంశీయులు చేరుకున్నారు. పుణ్యస్నానాలు ఆచరించి అక్కడే వండిన పిండివంటలతో పితృదేవతలకు నైవేద్యం పెట్టి పూజలు చేశారు. అనంతరం నాగోబాకు అభిషేకం చేసేందుకు వారి వెంట తెచ్చుకున్న ఝరిలో గంగాజలాన్ని సేకరించారు. సహపంక్తి భోజనం చేసి తిరుగు పయనమయ్యారు. ఫిబ్రవరి 9వ తేదీ వరకు నాగోబాకు చేరుకొని పవిత్ర గంగాజలంతో అభిషేకం చేసి జాతరను ప్రారంభిస్తామని మెస్రం వంశీయులు తెలిపారు. – జన్నారం

దేవాదులలో ఐదు మోటర్లతో పంపింగ్

కన్నాయిగూడెం, జనవరి 28: ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని మోటర్ల ద్వారా గోదావరి నీటి పంపింగ్ కొనసాగుతున్నది. ఇదివరకు నాలుగు మోటర్లతో పంపింగ్ జరుగుతుండగా ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆదివారం మరో మోటర్ ఆన్ చేసినట్టు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. దేవాదుల వద్ద గోదావరి నీటిమట్టం 79.10 మీటర్ల ఎత్తులో స్థిరంగా ఉన్నది. ఐదు మోటర్లతో రోజుకు 1,415 క్యూసెక్కుల నీటిని భీంఘనపూర్ రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నారు.

డ్రగ్స్‌పై ఎక్సైజ్ శాఖ స్పెషల్ డ్రైవ్

- ఈ నెల 1 నుంచి 26 వరకు 151 మంది అరెస్టు
- 988 కిలోల గంజాయి, మత్తు పదార్థాలు స్వాధీనం

హైదరాబాద్, జనవరి 28 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు ఎక్సైజ్ శాఖ ఈ నెల 1 నుంచి 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా ఈ నెల 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా 123 కేసులు నమోదు చేసి, 151 మందిని అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ ఉన్నతాధికారులు తెలిపారు. మొత్తం 988 కేజీల గంజాయి, 29 గంజాయి మొక్కలు, 20 గ్రాముల ఎండీఎంఏ, 8 ఎల్ఎస్డీ బ్లాట్స్, 56 గ్రాముల చరాస్, 210 గ్రాముల పప్పీ స్ట్రా, 12.56 కేజీల గంజాయి కలిసిన చాక్లెట్స్, 1.74 కేజీల అల్బ్రజోలం, 24 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 21 శాశ్వత ఎక్సైజ్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయగా ఏపీ సరిహద్దులో ఎనిమిది, మహారాష్ట్ర సరిహద్దులో ఎనిమిది, కర్ణాటక సరిహద్దులో నాలుగు, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఒక చెక్‌పోస్టు ఉన్నాయి. అన్ని చెక్ పోస్టుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించారు. ఆయా రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం, కల్తీ సారా, గంజాయి వంటి డ్రగ్స్ రాష్ట్రంలోకి రాకుండా ఆయా చెక్‌పోస్టుల ద్వారా 24 గంటలూ తనిఖీలు చేపడుతున్నారు.

నిమ్స్‌లో సింగరేణి కార్మికుడికి చేదు అనుభవం

- బెడ్లు లేవంటూ చేర్చుకోలేదని రోగి భార్య ఆవేదన
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

మాట్లాడుతున్న కుటుంబ సభ్యులు

మందమర్రి, జనవరి 28 : అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు వెళ్లిన ఓ సింగరేణి కార్మికుడికి చేదు అనుభవం ఎదురైంది. బెడ్లు ఖాళీగా లేవని తిప్పిపంపించారంటూ బాధితుడి భార్య ఆవేదన వ్యక్తం చేస్తున్నది. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన బొగ్గు కుమారస్వామి మందమర్రి ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల రక్తం తక్కువగా ఉండటంతో అనారోగ్యం బారినపడ్డాడు. స్థానిక డిస్పెన్సరీకి వెళ్లగా.. అక్కడి వైద్యుల సూచన మేరకు రామకృష్ణాపూర్ ఏరియా దవాఖానకు వెళ్లాడు. అక్కడ వారం రోజులపాటు చికిత్స అందించిన వైద్యులు.. మెరుగైన వైద్యకోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు రెఫర్ చేశారు. శనివారం నిమ్స్‌కు వెళ్లగా.. అక్కడి వైద్యులు బెడ్‌లు ఖాళీగా లేవని, ఉస్మానియా లేదా గాంధీకి వెళ్లాలని సూచించారు. లేదంటే సోమవారం వరకు వేచి ఉండాలని ఉచిత సలహా ఇచ్చారు. దిక్కుతోచని స్థితిలో తిరిగి రామకృష్ణాపూర్ ఏరియా దవాఖానకు వచ్చామని కుమారస్వామి సతీమణి వినోద తెలిపింది. రక్తం తక్కువగా ఉందంటూ డీవైసీఎంవో డాక్టర్ ఉషారాణి తిరిగి హైదరాబాద్‌లోని వేరే దవాఖానకు రిఫర్ చేశారు. ఈ విషయమై సోషల్ మీడియాలో వీడియో చక్కర్లు కొట్టడం చర్చనీయాంశంగా మారింది. నిమ్స్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ - శాలిబండ | ఎం.జె.ఆర్ - నారపల్లి
ఆర్.కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | జీపీఆర్ - కూకట్‌పల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఏషియన్‌రాశిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
పీవిఆర్ - ఎర్రమంజిల్ | మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
పీవిఆర్ - మూసారంబాగ్ | మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ | టివోలి - సికింద్రాబాద్
ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - చందానగర్ | శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్ సిటీ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ఫా కాంప్లెక్స్ - చింతల్
ATRIUM మాల్ -గచ్చిబౌలి | లక్ష్మీనరసింహా - మియాపూర్ | సినీమాక్స్ ఎ/సి - ఆర్.సి.పురం
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | ఎఎంఆర్ - మౌలాలి | ప్లాటినమ్ - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | జెపీ ఎ/సి - చందానగర్
CCPL - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్

బీఆర్ఎస్ కౌన్సిలర్ ఇంటిపై దాడి

- కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ కౌన్సిలర్ల దౌర్జన్యం
- సూర్యాపేటలో అవిశ్వాసం వీగిపోవడంతో అసహనం
- పావని కారు, ఇంటిపై కోడిగుడ్లతో దాడి
- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, బీఆర్ఎస్ నాయకులకు స్వల్ప గాయాలు
- పావని ఇంటికెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

పావనీకృపాకర్ ఇంటి వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ కౌన్సిలర్లను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు. (ఇన్‌సెట్‌లో) కౌన్సిలర్ కారుపై విసిరిన కోడిగుడ్లు

సూర్యాపేట, జనవరి 28 (నమస్తేతెలంగాణ): సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలు పెట్టిన అవిశ్వాసం వీగిపోవడంతో ఆ పార్టీల కౌన్సిలర్లు దౌర్జన్యానికి పాల్పడ్డారు. అవిశ్వాసం వీగిపోవడానికి బీఆర్ఎస్ కౌన్సిలర్ గండూరి పావనీకృపాకర్ కారణమని ఆదివారం ఆమె ఇంటికెళ్లి.. కారుపై, ఇంట్లో కోడిగుడ్లు విసిరారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఇరువర్గాలకు చెందిన పలువురు గాయాలపాలయ్యారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వై వెంకటేశ్వర్లు దుస్తులు చిరిగిపోయాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, ఆమె వెంట ఉన్న అనుములపురి భానుపై చేయిచేసుకోవడంతో వారికి స్వల్ప గాయాలయ్యాయి. అలాగే బీఆర్ఎస్‌లో ఉండి చైర్మన్ పదవి కోసం ఇతర పార్టీలతో జతకట్టిన కొండపల్లి నిఖిలకు కూడా గాయాలయ్యాయి. ఇరువర్గాలకు చెందిన కౌన్సిలర్లు, నాయకుల నినాదాలు, తోపులాటలతో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు.

పావనికి ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి పరామర్శ

కౌన్సిలర్ పావనీకృపాకర్ ఇంటిపై కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ దాడి చేసిన విషయం తెలుసుకున్న సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హైదరాబాద్ నుంచి వచ్చి ఆమెను పరామర్శించారు. అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'అధికార పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తే మంచిది. ఘర్షణలు, దాడులు తగవు. దౌర్జన్యాలు మితిమీరితే ప్రజలు తిరుగబడతారు. సూర్యాపేటలో మూడు సార్లు ప్రజల చేతిలో తిరస్కరణకు గురైన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి బుద్ధి మార్చుకోలేదు. తిరస్కరణకు కారణాలు తెలుసుకోవడం లేదు' అని జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరి అభిప్రాయం వారికి ఉంటుందని, వాటిని గౌరవించాల్సిన బాధ్యత ప్రధానంగా రాజకీయాల్లో ఉండే వారికి ఎంతో అవసరమని హితవుపలికారు. బీఆర్ఎస్ నుంచి చాలా మంది ఇతర పార్టీలకు వెళ్లారని, అలాగని వారిపై తాను ఎలాంటి కక్ష పెంచుకోలేదని తెలిపారు. పదేండ్లుగా సూర్యాపేట ఎంతో ప్రశాంతంగా ఉంటూ అభివృద్ధిలో దూసుకుపోయిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున చేతనైతే మరిన్ని నిధులు తెచ్చి సూర్యాపేట అభివృద్ధిని కొనసాగించాలి తప్ప దౌర్జన్యాలు, కక్షలు సరికాదని రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి సూచించారు. అంతకుముందుకు దాడికి నిరసనగా వందలాది మంది బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి విద్యానగర్‌లోని పావనీకృపాకర్ నివాసం వరకు ర్యాలీ నిర్వహించారు.

అసెంబ్లీలో పూలే విగ్రహం ప్రతిష్ఠించాలి

- నాయీబ్రాహ్మణ సేవా సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ప్రభుత్వానికి నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. పూలే బీసీలు, దళితులకే కాకుండా అన్నివర్గాలకు ఆదర్శవంతమైన వ్యక్తి అని కొనియాడారు. పూలే విగ్రహ ఏర్పాటుకోసం పోరాడుతున్న భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ కేవైసీ గడువు పెంపు

హైదరాబాద్, జనవరి 28(నమస్తే తెలంగాణ): రేషన్‌కార్డు లబ్ధిదారులు ఈ-కేవైసీ చేసుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం గడువును పొడగించింది. వచ్చే ఫిబ్రవరి నెల చివరి వరకు అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. వాస్తవానికి ఈ నెలఖారుతో గడువు ముగియనున్నది. అయితే ఇంకా లబ్ధిదారులు కేవైసీ చేసుకోకపోవడంతో గడువు పెంచింది.

విజయవంతమైన 3వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.10,2.40,6.10,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45
మెగా 70 ఎంఎం ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 2.15,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00PM | PVR ఎస్2 - మల్లాపూర్ 4.20PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15PM | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.30PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.50PM | మంత్రామాల్ - అత్తాపూర్ 4.25PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.10PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.25PM
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ 1.25PM | అశోక - వై.జంక్షన్ 4.30PM
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 3.55PM | మీరజ్ - బిల్‌సుఖ్‌నగర్ 4.30PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 4.20PM | మీరజ్ - ఐడీఎల్ 4.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.30PM | మీరజ్ - చందానగర్ 4.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.30PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.35PM

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ - శాలిబండ | ఎం.జె.ఆర్ - నారపల్లి
ఆర్.కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | జీపీఆర్ - కూకట్‌పల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఏషియన్‌రాశిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
పీవిఆర్ - ఎర్రమంజిల్ | మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
పీవిఆర్ - మూసారంబాగ్ | మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ | టివోలి - సికింద్రాబాద్
ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - చందానగర్ | శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్ సిటీ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ఫా కాంప్లెక్స్ - చింతల్
ATRIUM మాల్ -గచ్చిబౌలి | లక్ష్మీనరసింహా - మియాపూర్ | సినీమాక్స్ ఎ/సి - ఆర్.సి.పురం
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | ఎఎంఆర్ - మౌలాలి | ప్లాటినమ్ - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | జెపీ ఎ/సి - చందానగర్
CCPL - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్